# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్‌టౌన్ : మాట్లాడుతున్న సీతారామారావు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : సెప్టెంబర్ 30వ తేదీలోగా సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సీతారామారావు రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో 2023-2024 వానకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ చేసి ఎఫ్‌సీఐకు బియ్యం అందించేలా రైస్‌మిల్లర్లు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువులోగా సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ డెలివరీ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాన్ని చేరుకొని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 49,048 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా 10,730 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని నేటి వరకు అందించగా.. 38,318 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, డీఎం ఆఫీస్ ఏఎం రాజేందర్, జిల్లాలోని రైస్ మిల్లర్లు, డీటీఎస్‌లు పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లిలో..**

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 8 : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సీతారామారావు గురువారం సందర్శించి ధరణి పోర్టల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందుల్లేకుండా రిజిస్ట్రేషన్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఇబ్రహీం అలీ, ఆర్ఐలు వెంకటేశ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు

- నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

పెంట్లవెల్లి, ఆగస్టు 8 : సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోవద్దని నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు అన్నారు. గురువారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్లు రకరకాలుగా ఆన్‌లైన్ మోసాలతో బురిడీ కొట్టిస్తున్నారని, కాబటి ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అపరిచితులు ఎవ్వరైనా తమ మొబైల్‌కు ఫోన్ చేసి ఓటీపీ చెప్పమని అడిగితే చెప్పవద్దన్నారు. అదేవిధంగా కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారీని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా బావించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ మహేశ్, పెంట్లవెల్లి ఎస్సై రామన్‌గౌడ్ ఉన్నారు.

# రైతు రుణమాఫీలో గందరగోళం

- విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి రాములు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాములు

వంగూరు, ఆగస్టు 8 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీతో రైతులు గందరగోళంలో ఉన్నారని నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ రాములు అన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలో రైతు లక్ష్మయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన చాలా మంది రైతులకు రుణమాఫీ కాక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. డిండి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయిన రైతులకు రూ.15 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. వారికిచ్చిన రూ.5.50లక్షలు సరిపోవని పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై పునరాలోచించాలని కోరారు. ప్రభుత్వం రైతులు, ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేత కొండల్ రెడ్డి, నాయకులు ఆనంద్‌రెడ్డి, సైదులు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం దగ్గర రోడ్డు భద్రతపై గురువారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన కరపత్రాన్ని ఆర్టీవో ఎల్‌సీ బాలునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ వాహనదారులు వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ పత్రాలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ ఆర్గనైజర్ వెంకటేశ్, రోడ్డు నర్సింహారెడ్డి, మల్లేశ్‌గౌడ్, ఆర్టీవో సిబ్బంది ఉన్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.124 of 2024**
**Between**
**NEESTHAM CHITS PVT LTD,** BR. Mahabubnagar. ...Disputant
**And**
**Shanku Raju Kumar** and others ...Opponents
**NOTICE**
To
3) Mandla Manoj Kumar S/o M. Sathaiah, aged 25 years, Occ: Jr. Asst. Govt. I.T.I. at Kalwakurthy, Nagarkurnool dist. R/o H.No. 5-530, Pragathinagar colony, Ibrahimpatnam, R.R. Dist.
....Opponents
Claim for Recovery of Rs. **2,99,180/-** (Rupees.Two Lakhs ninety nine thousands one hundred eighty Only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **24-08-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

# బస్సు, బైక్ ఢీ

అచ్చంపేటరూరల్, ఆగస్టు 8 : ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం మండలంలోని బక్కలింగయ్యపల్లికి చెందిన బోడ్కనాయక్ (40), రవి గురువారం సాయంత్రం బైక్‌పై బండతండాకు వెళ్తున్న క్రమంలో బక్కలింగయ్యపల్లి గ్రామం నుంచి అచ్చంపేట వైపునకు వస్తున్న ఆర్టీసీ బస్సు అక్కారం సమీపంలోని వీరిని ఢీకొట్టింది. ఈ ఘటనలో బోడ్కనాయక్ గాయాలు కాగా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. రవికి గాయాలు కాగా అచ్చంపేట ఏరియా దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
★I, **KATKUM MANJULA** W/o **GOWDAMPALLY NARSIMULU,** R/o H.No 1-6-61/504, Subhashnagar, Mahabubnagar Town and Dist.T.G., hereby state that my name was recorded in my passport bearing No **H2864015** is **GOWDAMPALLY MANJULA W/o GOWDAMPALLY NARSIMULU.** My actual and correct name as per Aadhar card is **KATKUM MANJULA** W/o **GOWDAMPALLY NARSIMULU**
NT-MBNR

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నాగర్‌కర్నూల్‌టౌన్ : ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బల్మూరులో దీక్ష చేపట్టిన కార్మికులు

# హామీలను అమలు చేయాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఒక్కరోజు సమ్మెలో భాగంగా ఎంపీడీవో కోటేశ్వర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్మికులు కుర్మయ్య, వెంకట్‌రెడ్డి, సిరాజ్ తదితరులు ఉన్నారు.

**పెంట్లవెల్లిలో..**

పెంట్లవెల్లి, ఆగస్టు 8 : గ్రామ పంచాయతీ కార్మికులు ఎనిమిది నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంచమైనాపట్టదా.. అని నాగర్‌కర్నూల్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, మండలాధ్యక్షుడు కృష్ణయ్య, ఖాజా, ఖాసిం, మహేశ్, ఈశ్వర్ చెన్నమ్మ, లక్ష్మి, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

**కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

బల్మూరు, ఆగస్టు 8: గ్రామ పంచాయతీలో విధులను నిర్వర్తిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా నాయకులు పర్వతాలు, దేశ్యానాయక్, శంకర్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని జీపీ కార్యాలయం ఎదుట జీపీ కార్మికుల ఆధ్వర్యంలో గురువారం దీక్ష చేపట్టారు. జీపీలో 7నెలలుగా విధులను నిర్వర్తిస్తున్న కార్మికులకు వేతనాలను ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆహ్మద్, ఆంజనేయులు, కొండయ్య, నిరంజన్, లక్ష్మయ్య ఉన్నారు.

## 'స్వచ్ఛదనం-పచ్చదనం'తో

# పల్లెలు ముందుకు సాగాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

మూలమడుతతండాలో మొక్కలను నాటుతున్న అదనపు కలెక్టర్

కోడేరు, ఆగస్టు 8 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంతో గ్రామీణ పల్లెలు ముందుకుసాగాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మండలంలోని మూలమడుతతండాలో గురువారం నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటితే అదే వృక్షమై ఫలాలతో పాటు మనకు వాతావరణ సముతుల్యతకి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్‌సింగ్, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీవో శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి**

అచ్చంపేటరూరల్, ఆగస్టు 8 : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో, లింగోటం ప్రత్యేకాధికారి మాధవి అన్నారు. మండలంలోని లింగోటం గ్రామంలో గురువారం పంచాయతీ కార్యదర్శి అరుణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు ఆమె హాజరై మాట్లాడారు. ముందుగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామస్తులతో కలిసి మొక్కలును నాటి నీరుపోశారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎఫ్ఏ బాలస్వామి పాల్గొన్నారు

**పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం**

చారకొండ, ఆగస్టు 8 : పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. గురువారం మండలంలోని శాంతిగూడెంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని చెప్పారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి అల్తాఫ్‌అహ్మద్, ఆశకార్యకర్త, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 22వ వార్డులో ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం మినీ ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్‌సలాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి, సిబ్బంది వెంకటయ్య, శివశంకర్, ఆరీఫ్, సాయిబాబు ఉన్నారు.

**బల్మూరులో..**

బల్మూరు, ఆగస్టు 8 : గ్రామాల్లో ప్రతిఒక్కరూ మొక్కలను నాటాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవో రాఘువులు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామాల్లో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరుణ, నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రియాంకాగణేశ్, శివగౌడ్, మోహన్‌రెడ్డి, తిరుపతయ్య ఉన్నారు.

**లింగాలలో..**

లింగాల, ఆగస్టు 8 : పచ్చదనం పరిశుభ్రతతోనే రోగాల నివారణ సాధ్యమని జిల్లా పంచాయతీ రాజ్‌శాఖ అధికారి కృష్ణయ్య అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా గురువారం మండలంలోని కొత్తకుంటపల్లిలో గ్రామంలో మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాటిక్ నిషేధం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీవో చంద్రశేఖర్, ఏపీవో హిమాంఅలీ, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..**

బిజినేపల్లి, ఆగస్టు 8 : మండలంలోని పాలెం గ్రామంలోని ప్రభుత్వాసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవికుమార్ హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించేలా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కుమార్, శ్రీకాంత్, మాధురి, రమేశ్, గంగ, ఆంజనేయులు ఉన్నారు.

**తాడూరులో..**

తాడూరు, ఆగస్టు 8 : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో జ్యోతి పరోసియా అన్నారు. గురువారం మండలంలోని పాపగల్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలలో డీఈవో తనిఖీ

ఊర్కొండ, ఆగస్టు 8 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. గురువారం ఊర్కొండ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి విద్యా ప్రమాణికలను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ సబిత గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం దుర్వాసన వస్తుందని సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబును ఆదేశించారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఉన్నారు.

## పారిశుధ్యంపై శ్రద్ధ సారించాలి

తాడూరు, ఆగస్టు 8 : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ సారించాలని సీపీఎం నాయకులు కాశన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీవాడలో మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో దానిని శుభ్రం చేయాలని కోరారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలను సందర్శించడం లేదని ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో జైలుశిక్ష

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 8 : పట్టణంలో కల్వకుర్తి పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ కేసులో కల్వకుర్తికి చెందిన ఉసేన్‌కి కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి రూ.100జరిమానా మూడు రోజులు శిక్షను విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి గురువారం తెలిపారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి

తిమ్మాజిపేట, ఆగస్టు 8 : మండలంలో నాగులచవితి పర్వదినాన్ని గురువారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం ప్రారంభంలో వచ్చే ఈ పండుగ సందర్భంగా మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టలకు పూజలు చేశారు.

# రోగులకు అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

వెల్దండ : మొక్కలు నాటుతున్న జిల్లా వైద్యాధికారి రాజలక్ష్మి

బల్మూరు, ఆగస్టు 8 : పీహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీ ని గురువారం ఆమె తనిఖీ చేశారు. దవాఖానలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం దవాఖానలో కాన్పులు వివరాలను తీసుకోవాలన్నారు. దవాఖానలో ఉన్న గదులు, పరిసరాలను ఆమె తనిఖీ చేశారు. ఆమె వెంట వైద్యాధికారులు తారాసింగ్, సిబ్బంది శ్రీనివాసులు, కుమారాచారి, విజయకుమార్, గంగ్యానాయక్, ఏఎన్ఎంలు ఉన్నారు.

**ఉప్పునుంతలలో..**

ఉప్పునుంతల, ఆగస్టు 8 : స్థానిక పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్యను పెంచడానికి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిణి స్వరాజ్యలక్ష్మి సూచించారు. గురువారం పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్‌తో కలిసి తనిఖీ చేశారు. దవాఖానలో రోగులకు అందుతున్న సేవలను వైద్యాధికారులు బిక్కునాయక్, స్వప్నను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, మందుల స్టాక్ రూం, వ్యాక్సిన్ రూంను పరిశీలించారు. కాన్పుల సంఖ్యను పెంచాలని వైద్యసిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ వివరాలు నమోదు చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ కుమారాచారి, శ్రీనివాసులు, స్టాఫ్‌నర్సులు ఊపత్, రేణమ్మ, సిబ్బంది ఉన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, ఆగస్టు 8 : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి రాజలక్ష్మి అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక సబ్ సెంటర్ వద్ద ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీవో ఏణయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో భీమానాయక్, డాక్టర్లు శ్రీను, పర్వతాలు, మురళి, మనోజ్, లక్ష్మణ్, గోవర్ధన్, మధు ఉన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

విద్యార్థులకు ప్రతిభా పత్రాలను అందజేస్తున్న ఉపాధ్యాయులు

బిజినేపల్లి, ఆగస్టు 8 : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ అన్నారు. మండలంలోని వట్టెం గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్లస్టర్ లెవల్ నవోదయ విద్యాలయాల ఆటల పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రీజినల్ లెవల్‌లో మళ్లీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాస్కరాచారి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నూలు పూర్ణిమను ఘనంగా నిర్వహించాలి

అచ్చంపేటటౌన్, ఆగస్టు 8 : నూలు పూర్ణిమ ఘనంగా నిర్వహించాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన ఈనెల 19వ తేదీన భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగే నూలు పూర్ణిమ యగ్నోపవేతధారణ ఆహ్వాన పత్రికను ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమానికి నడింపల్లి గ్రామానికి చెందిన గోపు రాఘవేందర్ అన్నదానానికి క్వింటా బియ్యం అందజేశారని తెలిపారు. ఈనెల 18న పార్వతీపరమేశ్వరులను అశ్వవాహన రథంపై పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు, 19న గాయత్రీ ధారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోట కిశోర్, మ్యాకల సత్యనారాయణ, మల్లికార్జున్, రంగరాజు, రమేశ్, సైదులు, కుకుడాల శ్రీనివాసులు, వెంకట్ పాల్గొన్నారు.

## నేడు వాహనాలకు వేలం

కల్వకుర్తి, ఆగస్టు 8 : పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఆయా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 9 వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీ ఐ వెంకట్‌రెడ్డి గురువారం ప్రకటనలో కో రారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బైక్‌లు, ఆటోలు, కార్లకు నిర్వహించే వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు నిర్ణీత రుసుమును డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## బోనాల పండుగ

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 8 : కల్వకుర్తి మండలంలోని మార్చాల సత్యసాయినగర్ బంగారు మైసమ్మ ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుల్లా రెడ్డి బుధవారం పేర్కొన్నారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పీఈటీల సమావేశం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 8 : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల క్రీడల టోర్నమెంట్ కంసెలక్షన్స్ నిర్వహించేందుకు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ఉదయం 10గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.

## రెజ్లర్‌పై అనర్హత వేటు బాధాకరం

అచ్చంపేటరూరల్, ఆగస్టు 8 : పారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడాపోటీల్లో రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌పై అనర్హత వేటు పడడం బాధాకరమని జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ